ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

NO
SMOKING
ALCOHOL
SAY NO TO DRUGS

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 61 గురువారం 12 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 61 Thursday 12 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## ప్రశాంతంగా ముగిసిన

# పుర ఎన్నికల పోలింగ్

- పలుచోట్ల స్వల్ప ఘర్షణలు
- రాష్ట్రవ్యాప్తంగా 116 పుర, 7 కార్పొరేషన్లలో ముగిసిన పోలింగ్
- ఉదయం మందకొడిగా సాగినా మధ్యాహ్నం తరువాత ఊపందుకున్న పోలింగ్
- సాయంత్రం 5 గంటల లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు
- 60 శాతానికి మించి పోలింగ్ నమోదైనట్లు అధికారులు అంచనా
- ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు అనంతరం అభ్యర్థుల భవితవ్యం
- పోలింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులను ఎస్ఈసీ ఏర్పాటు
- రాష్ట్రంలోని 8,191 పోలింగ్ కేంద్రాల నుంచి ఓటింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** తెలంగాణ రాష్ట్రంలో పుర, నగరపాలక ఎన్నికల్లో ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,981 వార్డుల్లో పోలింగ్ నిర్వహించగా అక్కడక్కడ చెదురు మదురు ఘటనలు మినహా ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. నాయకులు, యువత, వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 60 శాతానికి మించి పోలింగ్ నమోదైనట్లు అధికారులు అంచనావేస్తున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు అనంతరం అభ్యర్థుల భవితవ్యం - మిగతా 2 లో

## కొడంగల్ లో ఓటేసిన సీఎం
## మధిరలో డిప్యూటీ సీఎం



- మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రముఖులు
- మంచిర్యాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి
- కేంద్రమంత్రి బండి సంజయ్, కామారెడ్డిలో షబ్బీర్ అలీ..
- సాయంత్రం 5 గంటలకు ముగియనున్న పోలింగ్

**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** తెలంగాణలోని 116 మున్సిపాలిటీలలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కొనసాగుతోంది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. - మిగతా 2 లో

## మూడు కార్పొరేషన్లుగా
## హైదరాబాద్ విభజన




- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- సైబరాబాద్, మల్కాజ్‌గిరి పేర్లతో రెండు కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు
- మూడు సంస్థలకు వేర్వేరుగా కమిషనర్ల నియామకం
- పాలన వికేంద్రీకరణ, పౌర సేవలు మెరుగుపరచడమే లక్ష్యం
- మొత్తం 300 వార్డులు, 60 సర్కిళ్లతో నగర పాలన పునర్వ్యవస్థీకరణ

**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** హైదరాబాద్ మహానగర పాలనలో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. పాలనా సౌలభ్యం, అధికార వికేంద్రీకరణ లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను మూడు కార్పొరేషన్లుగా విభజించింది. ఈ మేరకు బుధవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పునర్వ్యవస్థీకరించిన జీహెచ్ఎంసీతో పాటు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (వీవీజ) పేరుతో రెండు కొత్త సంస్థలను ఏర్పాటు చేసింది. - మిగతా 2 లో

## సభలో అంతకుమించి లేరుగా!




- వైసీపీ సభ్యులపై స్పీకర్ అయ్యన్న సరదా వ్యాఖ్య
- గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగించిన వైసీపీ ఎమ్మెల్యేలు
- ప్రసంగం కొనసాగుతుండగానే జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేల వాకౌట్
- 11వ తేదీన 11 నిమిషాలకు మించి వారు సభలో లేరన్న అయ్యన్నపాత్రుడు

## జనగణమన కంటే ముందు
# 'వందేమాతరం' తప్పనిసరి



- 'వందేమాతరం'పై కేంద్రం కీలక నిర్ణయం
- కొత్త నిబంధనలు విడుదల చేసిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ
- ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరి
- అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిక
- 1937లో తొలగించిన నాలుగు చరణాలతో కలిపి మొత్తం ఆరు చరణాలను పాడాలని కేంద్రం వెల్లడించింది
- స్వాతంత్ర పోరాట సమయంలో ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు నాలుగు చరణాలను తొలగింపు

**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 11 :** 'వందేమాతరం' గీతాన్ని అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ బుధవారం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. 'జనగణమన' వంటి జాతీయ గీతాల కంటే ముందు దీనిని కచ్చితంగా ఆలపించాలని ఈ నిబంధనలలో పేర్కొంది. వందేమాతర గీతం ఆలపించినప్పుడు అందరూ నిలబడాలని పేర్కొంది.అన్ని - మిగతా 2 లో

## శ్రీశైలం నడకదారిలో
# పెద్దపులి కలకలం

- ఊపిరిబిగపట్టిన భక్తులు!
- శ్రీశైలం పాదయాత్ర భక్తులకు తారసపడ్డ పెద్దపులి
- నల్లమల అడవిలోని పెద్దచెరువు వద్ద ఘటన
- భక్తులు భయంతో కదలకుండా నిలబడటంతో తప్పిన ముప్పు
- మల్లన్న దయవల్లే ప్రమాదం జరగలేదంటున్న భక్తులు




### థాయ్‌లాండ్‌లో స్కూల్లోకి జొరబడి
## విద్యార్థులు, టీచర్లపై కాల్పులు

- సోంఖ్లా ప్రావిన్స్‌లో ఘటన.. ఒకరి మృతి
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 18 సంవత్సరాల వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడని వెల్లడి






## మరో 15 ఏళ్లు మనం
## ఇలాగే బలంగా నిలబడాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం
- ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని, సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం
- కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయని వెల్లడి
- విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు

**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 11 :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమ వుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా - మిగతా 2 లో




## సీఎం చంద్రబాబు అధ్యక్షతన
## మంత్రివర్గ సమావేశం

- 24 అజెండా అంశాలకు ఆమోదం
- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- కీలక నిర్ణయాలకు ఆమోదం
- నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30 వరకూ అనుమతి

## 20 నెలల పాలన..
# 60 విజయాలు..

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రజలకు వివరించండి
- కూటమి నేతలకు జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు
- ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు సమావేశం
- 20 నెలల పాలనలో సాధించిన విజయాలను వివరించిన సీఎం
- విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధించామన్న చంద్రబాబు
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు పిలుపు
- 60 ప్రధాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల జాబితా విడుదల
- అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని చంద్రబాబు అన్నారు



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 11 :** ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం - మిగతా 2 లో

# సంపాదకీయం

## బంగ్లాకు పరీక్షా సమయం

ఏణ్ణర్థంక్రితం విద్యార్థి ఉద్యమం ధాటికి మాజీ ప్రధాని షేక్ హసీనా అధికారాన్నీ, దేశాన్నీ వదిలిపెట్టిన నాటినుంచీ రాజకీయ, సామాజిక అస్థిరతలో కూరుకుపోయిన బంగ్లాదేశ్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థిక నిపుణుడు అయిన మహ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఉన్న వైషమ్యాలను మరింత పెంచి పోషించింది. జవాబుదారీతనం లేని అధికారంతో ఆయన తీసుకుంటున్న వరస నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమై, తక్షణం ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిళ్లు పెరగటంతో ఇవి తప్పనిసరి అయ్యాయి. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారిఖ్ రెహ్మాన్ ఆధ్వర్యంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) గెలుపుగుర్రంగా కనబడటమే గత ఎన్నికలకూ, ప్రస్తుత ఎన్నికలకూ కొట్టొచ్చి నట్టు కనబడుతున్న తేడా. పదిహేనేళ్లపాటు దేశాన్నేలిన షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌పై నిషేధం విధించటంతో ఆ పార్టీ జాడలేదు. పాకిస్తాన్ నుంచి విడివడి 1971లో స్వతంత్ర ప్రయాణం ప్రారంభించిననాటి నుంచీ బంగ్లాదేశ్‌కు ఆటుపోట్లు తప్పడం లేదు. సైనిక కుట్రలు, మత ఛాందసవాదం షరా మామూలైన పాకిస్తాన్ చీడ దానికి కూడా అంటి, ఆటుపోట్లు ఎదుర్కొంటూనే ఉంది. 17 కోట్ల 30 లక్షల జనాభాతో ప్రపంచంలోనే ఎనిమిదో స్థానంలో ఉన్న బంగ్లా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ వంటి సంస్థలు ప్రశంసిస్తూ ఉండేవి. అదే జరిగుంటే హసీనా పదవికి ముప్పు వచ్చి ఉండేది కాదు. కానీ ఆర్థిక అసమానతలకు తోడు పేదరికం, అవినీతి, కక్షసాధింపు ఆమెను దెబ్బతీశాయి. 2022 నుంచి బంగ్లా ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌ల నుంచి వందలకోట్ల డాలర్ల రుణాలు తీసు కొస్తున్నా మారిందేమీ లేదు. ఆ డబ్బంతా పాలకపార్టీని ఆశ్రయించుకున్నవారి జేబుల్లోకి పోయింది. అధిక ధరలు, ఉపాధిలేమి సగటు మధ్యతరగతి, దిగువతరగతి కుటుంబా లను తీవ్రంగా దెబ్బతీశాయి. బీఎన్‌పీయే విజేతగా నిలుస్తుందని సర్వేలు చెబుతున్నా ఆ పార్టీకి అంత మంచి పేరేమీ లేదు. తూర్పు పాకిస్తాన్‌గా ఉన్నకాలంలో అప్పటి పాక్ పాలకులు తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడినా, అనంతరకాలంలో అధికారంలోకొచ్చిన బీఎన్‌పీ ఆ దేశంతో అంట కాగిందనీ, అవినీతిలో కూరుకుపోయిందనీ జనం గుర్తు చేసుకుంటున్నారు. అందుకే రెహ్మాన్ కొత్త బాణీ అందుకుని అన్ని సభల్లోనూ గత తప్పులకు క్షమాపణ కోరుతున్నారు. 1971 విముక్తి పోరాటంలోనూ, 2024 ప్రజాస్వామ్య ఉద్యమంలోనూ మరణించిన వారికి నివాళు లర్పిస్తున్నారు. బీఎన్‌పీ మాదిరే పాకిస్తాన్ అనుకూల పార్టీగా పేరున్న జమాతే ఇస్లామీ(జేఈఐ)కు ఉన్న అనుకూలాంశమల్లా ఆ పార్టీ ఎప్పుడూ అధికారంలో లేకపోవ టమే! మహిళల హక్కుల విషయంలో ఆ పార్టీది ఛాందసవాద ధోరణి. దీన్ని బీఎన్‌పీ తనకు అనుకూలంగా మలుచుకుని, తమ పాలనలో లింగవివక్ష ఉండబోదంటోంది. అయితే యూనస్ ప్రభుత్వం ఏర్పడ్డాక హిందువులపై పెరిగిన దాడుల్ని తామే దృఢంగా ఎదిరించి, రక్షణగా నిలిచామని జేఈఐ చెప్పుకుంటోంది. కానీ ఆ దాడులు ఆగింది లేదు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక అవి మరింత ఎక్కువయ్యాయి. మంగళవారం హిందూ వ్యాపారి సుసేన్ చంద్ర సర్కార్‌ను ఆయన దుకాణంలోనే దుండగులు కాల్చిచంపారు. బంగ్లాలో ఎవరు పాలకులైనా చైనా, పాకిస్తాన్‌ల ప్రభావం దండిగానే ఉంటుంది. బీఎన్‌పీ ఈ విషయంలో బహిరంగంగా ఏమీ చెప్పకపోయినా, జేఈఐ తన పాక్ అనుకూలతను చాటుకోవటంతో పాటు ఇటీవల చైనా దౌత్యవేత్తలతో భేటీ అయింది. విషాదమేమంటే, హసీనాను పదవీచ్యుతురాలిని చేయటంలో కీలకపాత్ర పోషించిన జెన్ జీ తరానికి ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రాధాన్యం లేదు. విద్యార్థుల నాయకత్వంలోని నేషనల్ సిటిజెన్ పార్టీకి ఆశించినంత మద్దతు లభిస్తున్న దాఖలా లేదు. నిరుడు తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులతో పాటు 30 రాజకీయ పార్టీలు పాల్గొన సదస్సు ఆమోదించిన 'జూలై ఛార్టర్'పై కూడా గురువారం రిఫరెండమ్ జరగబోతోంది. ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చేందుకే, చరిత్ర వక్రీకరించేందుకే దీన్ని తీసుకొచ్చారని వామపక్షాల విమర్శ. మొత్తానికి బంగ్లాదేశ్ భవితవ్యం ఎలా ఉండబోతున్నదో ఈ ఎన్నికలూ, రిఫరెండమ్ తేల్చబోతున్నాయి.

## సభలో అంతకుమించి లేరుగా!

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లాబీలో శాసన సభ సభాపతి అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సభ్యులు సభకు హాజరయ్యారు. కానీ ఆయన ప్రసంగం కొనసాగుతుండగా నిరసన తెలిపి వెళ్లిపోయారు. దీనిపై స్పీకర్ సరదాగా స్పందించారు. 11వ తేదీన 11 మంది సభ్యులు 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారని అన్నారు. సభ్యులు గవర్నర్ ప్రసంగం సమయంలో అంతకుమించి లేరుగా అని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. సభ్యులు సభా సంప్రదాయాలు పాటించాలని హితవు పలికారు. కాగా, ఈరోజు అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ జగన్ సహా వైసీపీ సభ్యులు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మెడికల్ కాలేజీల్లో పీపీపీ పద్ధతిని రద్దు చేయాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని నినాదాలు చేశారు. ఆ తర్వాత కొన్ని నిమిషాలకే వైసీపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

### జనగణమన కంటే ముందు 'వందేమాతరం' తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి** – పురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపిం చాలని ఈ నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా అంతరాయం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. తాజాగా విడుదల చేసిన నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ళ జైలు శిక్ష విధించనున్నట్లు స్పష్టం చేసింది. సినిమా హాల్స్ వంటి ప్రదేశాల్లో కూడా దీనిని తప్పనిసరి చేసింది. ఈ సందర్భాల్లో నిలబడటాన్ని తప్పనిసరి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈ కొత్త నిబంధనల ను విడుదల చేసింది. 1937లో తొలగించిన నాలుగు చరణాలతో కలిపి మొత్తం ఆరు చరణాలను పాడాలని కేంద్రం వెల్లడించింది. స్వాతంత్ర పోరాట సమయంలో ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు నాలుగు చరణాలను తొలగించిన కాంగ్రెస్, రెండు చరణాలను స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం రెండు చరణాలతోనే 'వందేమాతరం'ను జాతీయ గేయంగా ప్రకటించింది.

## శ్రీశైలం నడకదారిలో పెద్దపులి కలకలం

**మొదటిపేజీ తరువాయి** – శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు భయంకరమైన అనుభవం ఎదురైంది. నల్లమల అటవీ మార్గంలో వారికి ఏకంగా ఓ పెద్దపులి ఎదురుపడింది. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం పరిధిలోని పెద్దచెరువు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, శివరాత్రిని పురస్కరించుకుని శ్రీశైలానికి కాలినడకన వెళుతున్న భక్తుల బృందానికి దారి పక్కన పొదల్లో పెద్దపులి కనిపించింది. కొద్దిసేపు భక్తులను తీక్షణంగా చూస్తూ అక్కడే నిలబడింది. అటవీశాఖ అధికారుల హెచ్చరికలతో అప్రమత్తంగా ఉన్న భక్తులు, భయంతో పరుగులు తీయకుండా నిల్చుండిపోయారు. ఇరువైపులా నిశ్శబ్దం నెలకొనగా, క్షణక్షణం ఉత్కంఠగా గడిచింది. కొంతసేపటికి ఆ పులి నెమ్మదిగా అడవిలోకి వెళ్లిపోవడంతో భక్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. 'శ్రీశైలం మల్లన్నే కాపాడాడు', 'ఓం నమశ్శివాయ' అంటూ భక్తితో నినాదాలు చేస్తూ తమ యాత్రను కొనసాగించారు. ఈ ఘటనను ఓ వాహనదారుడు తన సెల్‌ఫోన్‌లో వీడియో తీశారు. అన్నదాన శిబిరానికి సరుకులు తీసుకెళుతున్న ఆయన, ఈ వీడియోను ఇతర యాత్రికులకు చూపించి వారిని అప్రమత్తం చేశారు. నల్లమల అడవి గుండా వెళ్లే యాత్రికులు గుంపులుగా వెళ్లాలని, ఒంటరిగా ప్రయాణించవద్దని అటవీ అధికారులు సూచిస్తున్నారు. ఈ ప్రాంతంలో పులుల సంచారం సాధారణమే అయినప్పటికీ, ఇలా యాత్రికులకు ముఖాముఖి ఎదురుపడటం ఆందోళన కలిగిస్తోంది. అయితే, మల్లికార్జున స్వామి దయవల్లే తమకు ఎలాంటి హాని జరగలేదని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.

### థాయ్‌లాండ్‌లో స్కూల్లోకి జొరబడి విద్యార్థులు, టీచర్లపై కాల్పులు

**మొదటిపేజీ తరువాయి** – థాయ్‌లాండ్‌లో ఒక దుండగుడు స్కూల్‌లోకి జొరబడి విద్యార్థులు, ఉపాధ్యాయులపై తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, థాయ్‌లాండ్‌లోని సోంఖ్లా ప్రావిన్స్‌లో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పాఠశాలలో దుండగుడు బంధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను పోలీసులు రక్షించారు. నిందితుడు 18 సంవత్సరాల కుర్రాడు అని, అతడు పలుమార్లు తన తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడని ఒక పోలీసు అధికారి వెల్లడించారు. నిందితుడు తుపాకీతో ఫటోంగ్ ప్రధాన్ ఖిరివాట్ పాఠశాలలోకి ప్రవేశించి కాల్పులు జరిపాడని తెలిపారు. కాగా, 2022లో ఒక మాజీ పోలీసు అధికారి తుపాకీ, కత్తితో దాడి చేయడం వల్ల ఒక నర్సరీ స్కూల్లో 22 మంది పిల్లలు సహా 36 మంది చనిపోయారు.

## కొడంగల్ లో ఓటేసిన సీఎం మధిరలో డిప్యూటీ సీఎం

**మొదటిపేజీ తరువాయి** – కాసేపట్లో ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుని ఢిల్లీకి వెళతారని సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కరీంనగర్ జ్యోతి నగర్‌లోని ఎస్సార్ హై స్కూల్ కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగియనుంది.

# 20 నెలల పాలన.. 60 విజయాలు..

**మొదటిపేజీ తరువాయి** – వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.
2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం.
4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ.
5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి.
10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటిన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు.
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్.
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం.
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం.
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం.
15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం.
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు.
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు.
21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు.
22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు.
23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు.
24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు.
25. విశాఖలో రూ.1.25 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు.
26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖలో టీసీఎస్ ప్రారంభం.
27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన.
28. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు.
29. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ విజయవంతం.
30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు, పేదలకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు.
31. గ్రామ సభల ద్వారా 3 వేల పనులకు శ్రీకారం, పంచాయతీలకు నిధుల విడుదల, అమరజీవి జలధార పథకం.
32. విద్యా వ్యవస్థలో మార్పులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం.
33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదన.
34. విద్యుత్ చార్జీల పెంపు లేదని ప్రకటన, ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం.
35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతానికి చేరిక.
36. పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ, 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు.
37. ఉచిత ఇసుక పథకం అమలు, నాలా యాక్ట్ రద్దు.
38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్.
39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్.
40. మన మిత్ర ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌తో 921 సేవలు.
41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ.
42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం.
43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనుల ప్రారంభం.
44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల కేంద్ర సాయం.
45. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, నిధుల సద్వినియోగం.
46. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు.
47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుతో మొత్తం 28 జిల్లాలు.
48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ.
49. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో రైతులకు రూ.8,120 కోట్లు జమ.
50. మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో వివిధ పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం.
51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు.
52. సాగునీటి ప్రాజెక్టులకు 20 నెలల్లో రూ.23,793 కోట్ల ఖర్చు.
53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల తరలింపు.
54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం.
55. శరవేగంగా పోలవరం నిర్మాణం, 2027 పుష్కరాలకు ప్రారంభం.
56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్లు.
57. రూ.610 కోట్లతో వివిధ ప్రాజెక్టుల మరమ్మతులు, రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ.
58. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు.
59. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం మీదుగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్లు.
60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

**మొదటిపేజీ తరువాయి** – సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరుగుతున్న మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపారు. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో 1000 చ.గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో 6 నెలలు పొడిగిస్తూ అనుమతించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకూ అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని "కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీ(చీ=జుణజూ్రా)కి కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నొస్సం గ్రామంలో 1500 ఎకరాలు భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదించనుంది. ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్‌కి ఆమోదం: విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్‌డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. డీఎస్‌డబ్ల్యూఎస్ బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్ ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలపనుంది. రామాయపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్ లెటర్ జారీ తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేం దుకు సవరణ బిల్లుకు కేబినేట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ , రాజుపాలెం పీఎస్పీ ప్రాజెక్టు లను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపి ట్రాన్స్‌కోలో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపనుంది. సుజ్లాన్ & యాక్సిస్ సంస్థల అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి

**మొదటిపేజీ తరువాయి** – పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు**

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

**కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్**

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పుర ఎన్నికల పోలింగ్

**మొదటిపేజీ తరువాయి** – తేలనుంది. ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ : మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు నిర్వహించిన ఎన్నికలు చెదురుమదురు ఘటనల మధ్య ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులను ఎస్ఈసీ ఏర్పాటు చేసింది. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత పుంజుకుంది. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ నిర్ణయాన్ని బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు 2,582 వార్డుల్లో కౌన్సిలర్ల ఎన్నిక కోసం ఓటింగ్ నిర్వహించారు. ఇప్పటికే తొమ్మిది పురపాలికల్లోని 12 వార్డుల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మక్తల్ మున్సిపాల్టీలోని ఆరో వార్డులో బీజేపీ అభ్యర్థి మహదేవప్ప బలవన్మరణానికి పాల్పడటంతో అక్కడ ఎన్నిక నిర్వహించలేదు. అన్ని మున్సిపాల్టీల్లో కలిపి 10,719 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పుర ఎన్నికలకు సంబంధించి 6,017 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని 8,191 పోలింగ్ కేంద్రాల నుంచి ఓటింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పోలింగ్ పూర్తి కావడంతో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు 137 స్ట్రాంగ్ రూంలు సిద్ధం చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే గురువారం నిర్వహించనున్నట్లుగా తెలిసింది. శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 136 కేంద్రాల్లో ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు. ఈనెల 16వ తేదీన మున్సిపాల్టీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. పురపాలక ఎన్నికల సందర్భంగా పలుచోట్ల స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో చెదురుమదురు ఘటనల మినహా పురపాలిక పోలింగ్ సజావుగా సాగింది. సంగారెడ్డిలో 34 వార్డు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి చొక్కాను సీఐ పట్టుకోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నారు. పోలింగ్ ఆపేస్తామని బూత్‌లోకి దూసుకెళ్లడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు-జగ్గారెడ్డికి మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. బీఆర్ఎస్ అభ్యర్థి రిగ్గింగ్‌కి సీఐ సహకరిస్తున్నారని జగ్గారెడ్డి ఆరోపించారు. నర్సాపూర్ మున్సిపాలిటీ 15వ వార్డులో బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ క్రమంలోనే పరస్పర దాడులకు దిగారు. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. రామాయంపేట ఏడో వార్డులో బీజేపీ, కాంగ్రెస్ వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది.

## మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్ విభజన

**మొదటిపేజీ తరువాయి** – ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. నగర జనాభా, విస్తీర్ణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. జీహెచ్‌ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 3(1) ప్రకారం ఈ విభజన ప్రక్రియను పూర్తి చేశారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు. ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమించింది. ప్రస్తుత జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఉన్న ఆర్.వి. కర్ణన్‌ను అదే పదవిలో కొనసాగించింది. జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్లుగా పనిచేస్తున్న జి. సృజనను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, టి. వినయ్ కృష్ణారెడ్డిని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈ మూడు కార్పొరేషన్ల మధ్య సమన్వయం కోసం జయేష్ రంజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది.

కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ల పరిధిని జోన్ల వారీగా స్పష్టంగా నిర్వచించారు.

జీహెచ్‌ఎంసీ: శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు.

సైబరాబాద్ కార్పొరేషన్: శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు.

మల్కాజ్‌గిరి కార్పొరేషన్: మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్.బి. నగర్ జోన్లు. గత ఏడాది డిసెంబర్‌లో 27 చుట్టుపక్కల పట్టణ స్థానిక సంస్థలను (ఖుదీ) జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడంతో దాని పరిధి సుమారు 2,000 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ఈ నేపథ్యంలో వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు, సర్కిళ్ల సంఖ్యను 30 నుంచి 60కి పెంచుతూ డిలిమిటేషన్ ప్రక్రియ చేపట్టారు. పెరిగిన పరిధికి అనుగుణంగా పాలనను సులభతరం చేసేందుకే తాజాగా ఈ మూడు కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తం 60 సర్కిళ్లలో జీహెచ్‌ఎంసీకి 30, సైబరాబాద్‌కు 16, మల్కాజ్‌గిరికి 14 సర్కిళ్లను కేటాయించారు. ఈ విభజనతో మూడు కార్పొరేషన్లు ప్రత్యేక చట్టబద్ధ సంస్థలుగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కాగా, సైబరాబాద్ నూతన కమిషనర్‌గా జి. సృజన ఇప్పటికే బాధ్యతలు స్వీకరించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కావడంతో పాటు, స్థానిక సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## కార్పొరేషన్'లో ఓటు హక్కును వినియోగించుకున్న సాబీర్ పాషా



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11(వార్త సంధ్య) :** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 26వ డివిజన్ పరిధిలో ఓటు ఉన్న ఆయన సింగరేణి స్కూల్లో తన ఓటును వేశారు. సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఉదయం నుంచి అన్ని పోలింగ్ బూతుల సమీపంలో పార్టీ శ్రేణులకు ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ వ్యాప్తంగా 36కు పైగా స్థానాల్లో సిపిఐ విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రామవరం ఏరియాలోని పోలింగ్ బూతతుల వద్ద పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుండడంతో ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక ఒకానొకు దశలో సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం చోటు చేసుకోవడంతో అది తీవ్ర రూపం దాల్చకుండా అయన తనదైన శైలిలో వ్యవహరించారు.

# తంగడపల్లిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దోపోచవం ధోపోత్సవం బ్రహ్మండంగా నిర్వహణ

### భక్తుల కోలాహలంతో మారుమోగిన తంగడపల్లి గ్రామం

### గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన దోపోచవం మహోత్సవం



**చేవెళ్ల,ఫిబ్రవరి 11 ( వార్త సంధ్య ):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలశీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దోపోచవం మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఉదయం వేళ నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామంలోని ప్రధాన వీధులు మామిడి తోటరాలు, రంగవల్లులతో అలంకరించబడగా పండుగ వాతావరణం నెలకొంది. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని పుష్పాలతో, రత్నాభరణాలతో అద్భుతంగా అలంకరించారు. దోపోచవం సందర్భంగా స్వామివారిని ప్రత్యేక వాహనంపై గ్రామ ప్రదక్షిణగా తీసుకెళ్లడం విశేషంగా నిలిచింది. మంగళవాయిద్యాల నడుమ భక్తులు "గోవిందా గోవిందా" అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హారతులు పట్టి స్వామివారిని ఆహ్వానించారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని పండుగకు మరింత శోభ తీసుకొచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహించబడ్డాయి. గ్రామ పెద్దలు, యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. మొత్తం మీద తంగడపల్లి గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రంలా మారింది. దోపోచవం ఉత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది



మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరణలు చేశారు. సాయంత్రం వేళ స్వామివారి దోపోచవం దర్శనం భక్తులను ఆహ్లాదపరిచింది. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ ఉత్సవంలో భాగస్వామ్యమైంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. వృద్ధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం నెలకొంది. భక్తుల కోలాహలం, భజనలతో గ్రామం మారుమోగింది. ఆలయ కమిటీ సభ్యులు శ్రద్ధగా ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ దోపోచవం ఉత్సవం గ్రామస్తుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనబెట్టి అందరూ కలిసికట్టుగా ఉత్సవాన్ని నిర్వహించడం విశేషం. గ్రామ యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేశారు. మహిళలు పూలతోరణాలు కట్టి, ముగ్గులతో ఆలయాన్ని అలంకరించారు. పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. వేద పండితులు ప్రత్యేక హోమాలు నిర్వహించి గ్రామ శ్రేయస్సు కోరారు. రైతులు మంచి పంటలు పండాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని ప్రార్థనలు చేశారు. దోపోచవం సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది. స్వామివారి ఆశీస్సులతో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని భక్తులు కోరుకున్నారు. ఈ ఉత్సవం తంగడపల్లి గ్రామ చరిత్రలో మరో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. ప్రతి సంవత్సరం ఇలాగే ఘనంగా నిర్వహించాలని గ్రామస్థులు సంకల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు ఉప సర్పంచ్ గోవర్ధన్ దాతన్ గారి జనార్ధన్ గౌడ్ నరసింహారెడ్డి బండ శ్రీనివాస్ గోంగుపల్లి రాఘవేందర్ మూల మల్కా ప్రభాకర్ రాఘవేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి గొల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి గోంగుపల్లి శ్రీపాల్ కావాలి శంకర్ పామేనా మానయ్య గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చేయూత.

### ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**కృష్ణాజిల్లా బ్యూరో , ఫిబ్రవరి 11 వార్త సంధ్య :** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని, విజయవాడ రూరల్,పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చేయూతనిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వెంటనే ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు మొత్తంరూ.23,20,814లుమంజూరయ్యాయి. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు బుధవారం అందజేశారు. స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చేయూత.

### ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**కృష్ణాజిల్లా బ్యూరో , ఫిబ్రవరి 11 వార్త సంధ్య :** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని, విజయవాడ రూరల్, పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చేయూతనిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వెంటనే ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు మొత్తంరూ.23,20,814లుమంజూరయ్యాయి. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం అందజేశారు. స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో విజయవంతంగా 'మిషన్ నిరంతర్ మిలాప్' కార్యక్రమం






**హైదరాబాద్/రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11( వార్త సంధ్య ) :** మెకానైజ్డ్ ఇన్ఫాంట్రీ రెజిమెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన "మిషన్ నిరంతర్ మిలాప్" కార్యక్రమం ఫిబ్రవరి 11, 2026న హైదరాబాద్‌లోని సోమాజిగూడ సైనిక్ ఆరంగహర్ కాంప్లెక్స్ లో గల రీజనల్ సైనిక్ సంక్షేమ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రాంతీయ సైనిక్ సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి (రంగారెడ్డి & హైదరాబాద్) మాట్లాడుతూ, "మిషన్ నిరంతర్ మిలాప్" కార్యక్రమం మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఈ బృందం, మాజీ సైనికులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆలోచించి అమలు చేస్తున్న లెఫ్టినెంట్ జనరల్ పి.ఎస్. శేఖావత్ (పివిఎస్ఎం, ఏవిఎస్ఎం, ఎస్ఎం) మరియు నిరంతర్ మిలాప్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. లెఫ్టినెంట్ జనరల్ పి.ఎస్. శేఖావత్ నాయకత్వంలో పనిచేస్తున్న నిరంతర్ మిలాప్ టీమ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ మాజీ సైనికులు, వీర నారీలు (యుద్ధ వితంతువులు) మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ క్రమంలో భాగంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని మాజీ సైనికులు, వీర నారీలు మరియు వారి కుటుంబ సభ్యుల సమస్య లను శ్రద్ధగా విని, సానుకూల సూచనలు ఇచ్చి అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిష్కరించిన ముఖ్య సమస్యలు పేరు / పుట్టిన తేదీ మార్పులు (పెండింగ్ కేసులు సహా)సంక్షేమ పథకాలు & విధానాలకు సంబంధించిన అంశాలు, ఎస్.పి.ఎ.ఆర్.ఎస్.హెచ్ సంబంధిత సమస్యలు, పి.పి.ఓ నవీకరణ.పెండింగ్‌లో ఉన్న ఇతర క్లైమ్స్ ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ సైనికులు, వీర నారీలు మరియు వారి కుటుంబ సభ్యులు "మిషన్ నిరంతర్ మిలాప్" టీమ్ చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఈ తరహా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, తప్పిదాల్లేకుండా నిర్వహణ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

### చేవెళ్ళ మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్







**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 ( వార్త సంధ్య ) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సజావుగా మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా, జిల్లా కలెక్టర్ చేవెళ్ళ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలింగ్ నిర్వహణ, కేంద్రాల్లో తీసుకున్న ఏర్పాట్లను నిశితంగా పరిశీలించిన ఆయన, ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేస్తున్న వార్డు సభ్యుల జాబితాను పరిశీలించిన కలెక్టర్, ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్‌లో నమోదు చేయాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలోని క్రమ సంఖ్యను సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో చిన్నపాటి తప్పిదాలకైనా అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవ్వరినీ అనుమతించకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## మహారాజ్ పేట్ 4వ వార్డులో హెచ్ఎండిఏ నిధులతో సీసీ రోడ్ నిర్మాణం ప్రారంభం



**చేవెళ్ల,ఫిబ్రవరి 11 (వార్త సంధ్య):** హారాజ్ పేట్ గ్రామ పంచాయతీ 4వ వార్డులో హెచ్ఎండిఏ నిధుల సహాయంతో సీసీ రోడ్ నిర్మాణం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడం, పేదలు, వృద్ధులు, విద్యార్థులు సౌకర్యంగా రోడ్లను ఉపయోగించుకునేలా చేయడం కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, రోడ్డు నిర్మాణ పనులను ప్రశంసించారు.గ్రామ సర్పంచ్ వడ్ల సుజాత నర్సింహా చారి మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణం ద్వారారవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, వాణిజ్య, సామాజిక, విద్యా మరియు వృత్తిపరమైన కార్యకలాపాలు కూడా సులభతరం కాబోతున్నాయని తెలియజేశారు. డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ హెచ్ఎండిఏ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని, గ్రామ ప్రజల సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రయత్నాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్ల సుజాత నర్సింహా చారి, డిప్యూటీ సర్పంచ్ బద్రి శ్రీ లక్ష్మి, వార్డు సభ్యులు సందపేట హరి, ముదిరాజ్, ఇర్ఫాన్, కడమంచి లక్ష్మణ్, తుర్పాటి కాలమ్మ, గడ్డమీద మంగమ్మ, ప్యార్లా విజయ లక్ష్మీ, యాదయ్య గడ్డం, కుషాల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టినరోజున చిన్నారులతో ఆనందం పంచుకున్న లంకెనబోయిన సునీత అహరోను




తిరువూరు పట్టణానికి చెందిన లంకెనబోయిన సునీత అహరోను (సబ్ ట్రెసరరీ ఆఫీసర్ విసన్న పేట) గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పరిపూర్ణ బాలల ఆశ్రమంలో చిన్నారులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. అన్నదానం అనంతరం చిన్నారు లకు స్వీట్లు పంపిణీ చేసి, వారితో సంతోషాన్ని పంచుకున్నారు. చిన్నారులు సునీత అహరోను గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపూర్ణ ఆశ్రమ వ్యవ స్థాపకులు సిరికొండ నాగేశ్వరరావు, వరలక్ష్మి దంపతులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఆశ్ర మం లోని చిన్నారుల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పుట్టినరోజును సేవా దినోత్స వంగా మార్చి సమాజానికి ఆదర్శంగా నిలిచిన సునీత అహరోను గారి సేవా భావాన్ని స్థానికులు ప్రశం సించారు.

## ప్రజలను సన్మార్గంలో నడిపించటమే ఇస్లామియా ధార్మిక మహాసభ లక్ష్యం



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 11 ( వార్తా సంధ్య ) :** ప్రజలను సన్మార్గంలో నడిపించడమే ఇస్లామియా ధార్మిక సభ మహాసభ లక్ష్యమని కార్యక్రమ నిర్వహణ బృందం కన్వీనర్ షేక్ బాజీ అన్నారు. స్థానిక నంద్యాల కృష్ణ మూర్తి మైదానంలో ఫిబ్రవరి 14,15 తేదీల్లో ఇస్లామియా ధార్మిక మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా,బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో బాజీ మాట్లాడుతూ ప్రజల్లో, ముఖ్యంగా యువత ధార్మిక మార్గంలో నడిచే విధంగా అవగాహన కల్పించటమే ఈ మహాసభల లక్ష్యమని అన్నారు. మాదక ద్రావ్యాలవాడకం తదితర వ్యసనాలకు యువత దూరంగా ఉండేలా అవగాహన కల్పించడం, బాల్యవివాహాలవంటి సామాజిక దురాచారాల నిర్మూలన, ఇస్లాం ధర్మాల పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని,కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి మత పెద్దలు విచ్చేసి ఉపన్యాసాలు ఇస్తారని తెలియజేశారు. ధర్మంగా, రాజ్యాంగబద్ధంగా జీవించే విధంగా అవగాహన కల్పిస్తామని అన్నారు. శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి తదితరులు ఈ సభలకు సహకారం అందిస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి,

**అచ్చంపేట ప్రతినిధి, ఫిబ్రవరి 11 (వార్త సంధ్య):** 2026 ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి, ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు మొగిలి శ్రీనివాసుల చారకొండ మండల కేంద్రంలో ఏఐటీయూసీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది, ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మొగిళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశం గా మార్చాలని, కార్మికులను నీరాయూదులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమయింది, కార్మిక వర్గం వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ఆరు సంవత్సరాల క్రితం 2019 2020 సంవత్సరాలలో కరోనా సమయంలో తెచ్చింది, వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడిన ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము, కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోర్స్ అమలుకై నోటి పై చేసి కార్పోరేట్ సంస్థలకు సులభతరంగా వ్యాపారానికి ద్వారాలు తెరిచింది, కార్పొరేట్ల ప్రయోజనాలు వారి లాభాలు పెంచేందుకు 2025 నవంబర్ 21న లేబర్ కోర్స్ అమలకు నోటిఫికేషన్ జారీ చేసింది, 2005 శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముసే సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోర్సు నోటిపై వేసింది, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి



హామీ పథకాన్ని రద్దుచేసి విబిజ-రాంజీ స్కీమ్ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపింది, విద్యుత్ సవరణబిల్లు 2025, విత్తల సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100% శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతులు ఇచ్చి మరిన్ని వినాశకరమైన చట్టాలను, విల్లులను తీసుకువచ్చి సమజీవులపై దాడి చేస్తుంది, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న స్థానిక వర్గాలను కోల్పోని చావు దెబ్బ కొట్టిందని ఆయన అన్నారు, ఫిబ్రవరి 12 తారీఖున జరగబోయే దేశవ్యాప్త సార్వజక సమయాన్ని విజయవంతం చేయండి అని శ్రామిక కార్మిక వర్గానికి నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులకు కర్షకులకు రైతులకు వ్యవసాయ కూలీలకు అన్ని వర్గాలకు విజ్ఞప్తి అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చారగొండ మండల నాయకులు కీసరి వెంకటయ్య, జిల్లా బాలయ్య, లక్ష్మయ్య, గుండె బాలయ్య, ఎరుకలి నరసింహ, ఎండి హుస్సేన్, వేముల నాగేశ్వరరావు, గోరేటి రాములు సుందరయ్య,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో ప్రతి జిల్లాలో డ్రోన్ల శిక్షణా కేంద్రాలు ఏర్పాటు

**మంత్రి జనార్ధన్‌రెడ్డి**

**సచివాలయంలో ఫైబర్ నెట్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్ష**

**ఫైబర్‌నెట్ ద్వారా మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచన**

ఈ వేసవిలో ప్రతి జిల్లా కేంద్రంలో డ్రోన్‌ల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు పైలెట్ సన్నద్ధం అయ్యేలా ప్రణాళికలు రచించాలని మంత్రి ఆదేశించారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సచివాలయంలో సమీక్షించారు. సమావేశంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ శౌర్య మాన్ పటేల్, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ అడిషనల్ సీఈవో పి.ప్రవీణ్ కుమార్, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డ్రోన్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధిపై ఆరా తీసిన మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రోన్ సిటీ ఏర్పాటు, టెస్టింగ్‌కు ప్రత్యేక ఎయిర్ స్పేస్ కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ డీజీసీఏ అనుమతిపై చర్చించారు.ఇప్పటికీ డ్రోన్ కార్పొరేషన్ ఏపీ ఫైబర్ నెట్‌లో భాగంగా ఉన్నందున స్వయం ప్రతిపత్తి కల్పించాలనే అంశంపై చర్చించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయం అనుబంధ రంగాల్లో డ్రోన్ల వినియోగం, ప్రజల్లో అవగాహన పెంచాలని నిర్దేశించారు. భవిష్యత్తులో పైలెట్




శిక్షణకు ఉన్న డిమాండ్, ఆవశ్యకత ఆధారంగా వృత్తి నైపుణ్య కోర్సులు రూపొందించే అంశాలను పరిశీలించాలని అన్నారు. సీఎం ఆలోచనల మేరకు డ్వాక్రా సంఘాల మహిళలకు డ్రోన్ పైలెట్లుగా శిక్షణ అందించే అంశాన్ని పరిశీలించాలని, ఏపీని డ్రోన్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దాలన్న సీఎం ఆశయం మేరకు పనిచేయాలని సూచించారు.ఫైబర్ నెట్ కనెక్షన్లు పెంచేందుకు చర్యలు: ఏపీ ఫైబర్ నెట్ ద్వారా ప్రజలకు మెరుగైన, విస్తృతమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో అధునాతన టెక్నాలజీలను అందిపుచ్చుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షించారు. సమావేశంలో ఏపీ ఫైబర్ నెట్ ఎండీ గీతాంజలి శర్మ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మానస పుత్రిక అయిన ఫైబర్ నెట్ వ్యవస్థను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్న మంత్రి పూర్వవైభవం తీసుకురావాలని నిర్దేశించారు. ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్లు మరింత పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. అమండడ్ భారత్ నెట్ ప్రొగ్రామ్‌లో భాగంగా తీసుకుంటున్న చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సీఎం సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో సీసీ టీవీలు పెట్టాలనే ప్రతిపాదన ఉందని అధికారులు వివరించారు.

# ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**అర్హులైన 7,514 మందికి త్వరితగతిన పదోన్నతులు కల్పించాలన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**7,673 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశం**

**స్మార్ట్ కార్డుల టెండర్ నిబంధనలు త్వరగా ఖరారు చేయాలని మంత్రి ఆదేశాలు**



ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, అర్హులైన 7,514 మందికి త్వరితగతిన పదోన్నతులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సచివాలయంలో నిన్న రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో కలిసి ఆర్టీసీ, రవాణా శాఖలపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మంత్రికి వివరాలు వెల్లడించారు. 2025-26 డీపీసీ కింద అర్హులైన ఉద్యోగుల ఎంప్యానల్‌ను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీలో 44,131 మంది ఉద్యోగులే ఉన్నారని, వచ్చే మూడేళ్లలో 6,891 మంది పదవీ విరమణ చేయనున్నట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో 7,673 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే మెడికల్ అన్‌ఫిట్ అయిన 682 మంది ఉద్యోగుల్లో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, మరో 646 మందికి ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఏపీలో తిరిగే బస్సులకు సంబంధించిన అఖిలభారత టూరిస్ట్ పర్మిట్ పన్నులపై ట్రావెల్స్ బస్సుల సంఘాలతో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుందామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పన్ను తగ్గిస్తే ఆయా బస్సులు ఏపీలోనే రిజిస్ట్రేషన్ అవుతాయని రవాణా అధికారులు మంత్రికి వివరించారు. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల కోసం జారీ చేసే స్మార్ట్ కార్డుల టెండర్ నిబంధనలు త్వరగా ఖరారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ (వీఎల్‌టీ) ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నందున, అందుకు సంబంధించిన ఆర్ఎఫ్‌పీ (ఆర్ఎఫ్‌పీ)ను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రవాణా కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, ఆర్టీసీ ఈడీలు బ్రహ్మానందరెడ్డి, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పలువురు సీనియర్ ఐఏఎస్‌ల బదిలీలు

**సింగరేణి సీఎండీగా డా. జ్యోతి బుద్ధప్రకాశ్ నియామకం**

**ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా కాత్యాయనీ దేవి నియామకం**

**దివ్య దేవరాజన్‌కు పంచాయతీరాజ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు**

తెలంగాణ ప్రభుత్వం పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. తాజాగా విడుదలైన అధికారిక ఉత్తర్వుల ప్రకారం పలు ప్రధాన శాఖల్లో ఉన్నతాధికారుల మార్పులు చేపట్టింది. ఈ బదిలీలు రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. బదిలీ అయిన అధికారుల వివరాలు.. సింగరేణి సీఎండీగా డా. జ్యోతి బుద్ధప్రకాశ్, ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్‌ను నియమించారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ కొనసాగనున్నారు. టీజీఆర్ఏసీ డీజీగా సందీప్ కుమార్ సుల్తానియాను నియమించగా, పంచాయతీరాజ్ కమిషనర్‌గా దివ్య దేవరాజన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా కాత్యాయనీ దేవి నియమితులయ్యారు. స్టేట్




ఫైనాన్స్ కార్పొరేషన్ జేఎండీగా కాత్యాయనీ దేవికి అదనపు బాధ్యతలు కేటాయించారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జాయింట్ ఎండీగా మయాంక్ మిట్టల్‌ను నియమించారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ స్పెషల్ సీఎస్‌గా రఘురాం శర్మకు బాధ్యతలు అప్పగించారు. అలాగే, మంత్రి శ్రీధర్‌బాబు ఓఎస్డీగా అదనపు బాధ్యతల్లో రఘురాం శర్మ కొనసాగనున్నారు.

# ఏపీ జేఏసీ చైర్మన్‌గా విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా ప్రభుత్వం పీఆర్సీ చైర్మన్‌ను నియమించాలన్న విద్యాసాగర్**

**33 ఏళ్ల సర్వీస్ నిబంధనపై ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడి**

**ఈ అంశంపై అవగాహన లేని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్న విద్యాసాగర్**




ఏపీ జేఏసీ చైర్మన్‌గా ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని ఎన్జీవో హోంలో నిన్న నిర్వహించిన జేఏసీ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు విద్యాసాగర్‌ను దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా పీఆర్సీ చైర్మన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, 33 ఏళ్ల సర్వీస్ నిబంధనపై ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై అవగాహన లేని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ డీవీ రమణతో పాటు నేతలు ఎం. రఘునాథరెడ్డి, జి. హృదయరాజు, బి. సాంబశివరావు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ఛాంబర్ కు వెళ్లి కలిసిన నారా లోకేశ్

**ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ సమావేశాలు**

**గవర్నర్ ప్రసంగం అనంతరం అసెంబ్లీ రేపటికి వాయిదా**

**తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన పవన్, లోకేశ్**



ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అనంతరం సభ రేపటికి వాయిదా పడింది. బీఏసీ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల అజెండాను ఖరారు చేయనున్నారు. దీని తర్వాత ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశం జరగనుంది.మరోవైపు, అసెంబ్లీలోని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఛాంబర్ కు మంత్రి నారా లోకేశ్ వెళ్లారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. బడ్జెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై వీరు చర్చించారు.

# 'ఇదీ పుస్తకం ప్రస్తుత పరిస్థితి'

**రాహుల్ గాంధీ పుస్తక ప్రదర్శనపై స్పందించిన నరవణె**

**'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని పెంగ్విన్ పోస్టు**

**దీనిని రీపోస్టు చేస్తూ 'నా పుస్తకం ప్రస్తుత పరిస్థితి ఇదీ' అన్న నరవణె**

**రాహుల్ గాంధీ ట్వీట్‌పై స్పందించిన పెంగ్విన్ సంస్థ**




తన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం ప్రచురణపై భారత సైన్యం మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె మౌనం వీడారు. తన పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని ఆయన పరోక్షంగా స్పష్టం చేశారు. నా పుస్తక ప్రచురణ ప్రస్తుతం ఈ పరిస్థితిలో ఉందంటూ ఆయన 'ఎక్స్' వేదికగా 'పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా' చేసిన పోస్టును పేర్కొన్నారు.ఈ పుస్తకం కాపీలు ఇంకా ప్రింట్ కాలేదని, డిజిటల్ రూపంలో కూడా పూర్తిస్థాయిలో సిద్ధం కాలేదని, కాబట్టి ఈ కాపీలు ఎవరికీ ఇవ్వలేదని, విక్రయించలేదని ప్రముఖ పబ్లిషింగ్ సంస్థ పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా పోస్టు చేసింది. దీనిని ఆయన రీపోస్టు చేస్తూ పైవిధంగా స్పందించారు. ఈ పుస్తకం ఇంకా ప్రజలకు అందుబాటులోకి రాలేదని పెంగ్విన్ ప్రకటన చేసింది.నరవణే రాసిన పుస్తకంపై పార్లమెంటులో దుమారం చెలరేగిన విషయం తెలిసిందే. చైనా భారత భూభాగంలోకి వచ్చిందని ఈ పుస్తకం వెల్లడిస్తోందని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని అధికార బీజేపీ చెబుతోంది. ఇటీవల ఆయన ఈ పుస్తకంలోని కొన్ని పేజీలను కూడా సభలో ప్రదర్శించారు. ఈ క్రమంలో పెంగ్విన్ సంస్థ, నరవణే స్పందించారు. ఈ పుస్తకం ప్రచురణ కాలేదని స్పష్టం చేశారు.

# అదానీ పరువునష్టం కేసులో జర్నలిస్టుకు జైలు




అదానీ గ్రూప్ పై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు, ట్వీట్లు చేసినందుకు ఓ జర్నలిస్టును కోర్టు జైలుశిక్ష విధించింది. ప్రజలు, పెట్టుబడిదారుల్లో తమ విశ్వసనీయతను దెబ్బతీసేలా కథనాలు రాశారంటూ జర్నలిస్ట్ రవి నాయర్ పై అదానీ గ్రూప్ క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేసింది. ఈ కేసు విచారించిన మాన్సా మేజిస్ట్రేట్.. రవి నాయర్ చేసిన ట్వీట్లు కేవలం విమర్శలు కావని, అవి కంపెనీ విశ్వసనీయతను దెబ్బతీసేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ తన వాదనలను పక్కా ఆధారాలతో నిరూపించగలిగిందని కోర్టు స్పష్టం చేసింది. రవి నాయర్ ను దోషిగా తేలుస్తూ, ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

**కేసు ఏమిటంటే..**

అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్) పై రవి నాయర్ గతంలో పలు ట్వీట్లు చేశారు. ఓ కథనం కూడా రాశారు. రవి నాయర్ తమ సంస్థపై తప్పుడు ప్రచారం చేశారని ఏఈఎల్ ఆరోపించింది. ఆయన ఉద్దేశపూర్వకంగా ట్వీట్లు చేసి తమ కంపెనీ ప్రతిష్టకు భంగం కలిగించారని, పెట్టుబడిదారులలో అయోమయం సృష్టించారని అదానీ గ్రూప్ పరువు నష్టం కేసు దాఖలు చేసింది.

# మీ బండి నెంబర్ ప్లేట్ అంకెలు కనిపించకుండా చేస్తున్నారా

**ఇక నుంచి తప్పదు భారీ మూల్యం**

**బండి నెంబర్ కనిపించకుండా వాహనదారుల కొత్త కొత్త జిమ్మిక్కులు**

**ట్యాంపరింగ్ చేసేవారిపై పోలీసుల నిఘా**

**క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరికలు**




నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, చలాన్ల నుంచి తప్పించుకోవడానికి నంబరు ప్లేటును మార్చేస్తున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు నిఘా పెట్టారు. అంకెలు మార్చడం, నంబరు ప్లేటుపై అంకెలు కనిపించకుండా రంగు పూయడం, దానిపై మాస్కులు తగిలించడం వంటి చర్యలకు పాల్పడితే భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

**ఇటీవల జరిగిన ఘటనలు :**

తాజాగా బంజారాహిల్స్‌లో పోలీసులు తనిఖీ చేస్తుండగా నంబరు ప్లేటు లేకుండా వస్తున్న వాహనదారుడిని గమనించారు. వాహనం తనిఖీ చేయగా ప్లేటును డిక్కీలో దాచినట్లు గుర్తించారు. దానిపై ఇప్పటికే 22 చలాన్లు ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మలక్‌పేటలో ఓ ఘటన వెలుగులోకి వచ్చింది. ఒక వ్యక్తి తన ద్విచక్రవాహనం నంబర్ ప్లేటులోని 9 అంకెను కాస్త 8గా మార్చి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించాడు. ఈయన చేసిన పనికి వేరే వ్యక్తి వాహనంపై 23 చలాన్లు పడ్డాయి. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకుని అతడిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. పెద్ద ప్లాన్ ప్రకారం స్టిక్కర్ల సాయంతో 1ని 7గా, 0ని 8గా, 3ని 9గా అంకెలను మార్చేస్తున్నారు. సీసీటీవీ, ట్రాఫిక్ పోలీసుల కెమెరాలతో దొరక్కుండా, నంబరు ప్లేటు కనిపించకుండా వెనక్కి, కిందికి వంచుతున్నారు. అక్కడ ఉద్దేశపూర్వకంగా మాస్కులు తగిలిస్తున్నారు. అంతేకాకుండా ఆ అంకెలు అస్పష్టంగా కనిపించేలా గ్రీజు, బురద పూస్తున్నారు. ఇది తీవ్రమైన నేరం : నగరవ్యాప్తంగా అక్రమంగా నంబర్ ప్లేట్లు, రిజిస్ట్రేషన్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేస్తున్నారు. నంబరు ప్లేట్లను మార్చడం కేవలం చలాన్ల నుంచి తప్పించుకోవడమే కాకుండా దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌కు దారితేసే ప్రమాదం ఉంది. వాహన నంబరు ప్లేటు ట్యాంపరింగ్ చేస్తే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 318(4), 319(2) కింది మోసం, ఫోర్జరీ కేసులు నమోదు చేస్తారు. అలాగే మోటారు వాహనాల చట్టం ప్రకారం రూ.1,000 నుంచి రూ.5000 వరకు జరిమానా విధిస్తారు. వాహనంపై తప్పుడు చలాన్లు వస్తున్నట్లు ఒకవేళ గమనిస్తే, వెంటనే ట్రాఫిక్ పోలీసు వెబ్‌సైట్, 87126 61690 వాట్సాప్ నంబర్‌లలో ఫిర్యాదు చేయవచ్చు.

**నెంబర్ ప్లేట్ కనిపించకుండా కొత్త ప్లాన్‌లు :** అసలు రూల్స్ పాటించరు కానీ ఇలా సరికొత్త ప్లాన్‌లతో ట్రాఫిక్ పోలీసులను బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి పనులు చేసే వారిలో కాలేజ్ విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. వాహన నెంబర్ ప్లేట్ కనిపించకూడదని కాలు అడ్డం పెడుతుంటారు. చేతులతో కవర్ చేస్తుంటారు. అదే అమ్మాయిలు, మహిళలు ఉంటే వారి చీర, చున్నీలతో నెంబర్ ప్లేట్‌ని దాచేస్తుంటారు. అది కనిపించకుండా ఉండటానికి పేపర్ అంటించడం లేదా మట్టి రాస్తున్నారు. దీంతో ఎలా వెళ్లినా చలాన్ పడదని అనుకుంటారు. ఇలా చేసినప్పుడు కొన్నిసార్లు బండి బ్యాలెన్స్ తప్పి ప్రమాదాలు సంభవించవచ్చు.మరికొన్నిసార్లు 6 అంకెను ఆరులో సగం కనిపించేలా, మిగతా దాన్ని పేపర్‌తో కవర్ చేస్తారు. ఇలా చేసినప్పుడు పోలీసులు ఫొటో తీసి సర్చ్ చేస్తే ఆ వాహనం ఎవరిది అనే విషయం తెలియదు. అలాగే అందులో నెంబర్ కూడా తప్పుగా చూపిస్తుంది. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పటికి మించిపోయింది ఏమీ లేదు. నిబంధనలు అతిక్రమించి, ప్రయాం చేసే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

# వేసవిలో ప్రతి జిల్లాలో డ్రోన్ల శిక్షణా కేంద్రాలు ఏర్పాటు

**మంత్రి జనార్దన్‌రెడ్డి**

**సచివాలయంలో ఫైబర్ నెట్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష**

**ఫైబర్‌నెట్ ద్వారా మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచన**




ఈ వేసవిలో ప్రతి జిల్లా కేంద్రంలో డ్రోన్‌ల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు పైలెట్ సన్నద్ధం అయ్యేలా ప్రణాళికలు రచించాలని మంత్రి ఆదేశించారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సచివాలయంలో సమీక్షించారు. సమావేశంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ శౌర్య మాన్ పటేల్, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ అడిషనల్ సీఈవో పి.ప్రవీణ్ కుమార్, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డ్రోన్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధిపై ఆరా తీసిన మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రోన్ సిటీ ఏర్పాటు, టెస్టింగ్‌కు ప్రత్యేక ఎయిర్ స్పేస్ కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ డీజీసీఏ అనుమతిపై చర్చించారు.ఇప్పటికీ డ్రోన్ కార్పొరేషన్ ఏపీ ఫైబర్ నెట్‌లో భాగంగా ఉన్నందున స్వయం ప్రతిపత్తి కల్పించాలనే అంశంపై చర్చించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయం అనుబంధ రంగాల్లో డ్రోన్ల వినియోగం, ప్రజల్లో అవగాహన పెంచాలని నిర్దేశించారు. భవిష్యత్తులో పైలెట్ శిక్షణకు ఉన్న డిమాండ్, ఆవశ్యకత ఆధారంగా వృత్తి నైపుణ్య కోర్సులు రూపొందించే అంశాలను పరిశీలించాలని అన్నారు. సీఎం ఆలోచనల మేరకు డ్వాక్రా సంఘాల మహిళలకు డ్రోన్ పైలెట్లుగా శిక్షణ అందించే అంశాన్ని పరిశీలించాలని, ఏపీని డ్రోన్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దాలన్న సీఎం ఆశయం మేరకు పనిచేయాలని సూచించారు.ఫైబర్ నెట్ కనెక్షన్లు పెంచేందుకు చర్యలు: ఏపీ ఫైబర్ నెట్ ద్వారా ప్రజలకు మెరుగైన, విస్తృతమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో అధునాతన టెక్నాలజీలను అందిపుచ్చుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షించారు. సమావేశంలో ఏపీ ఫైబర్ నెట్ ఎండీ గీతాంజలి శర్మ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మానస పుత్రిక అయిన ఫైబర్ నెట్ వ్యవస్థను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్న మంత్రి పూర్వవైభవం తీసుకురావాలని నిర్దేశించారు. ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్లు మరింత పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. అమండడ్ భారత్ నెట్ ప్రోగ్రామ్‌లో భాగంగా తీసుకుంటున్న చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సీఎం సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో సీసీ టీవీలు పెట్టాలనే ప్రతిపాదన ఉందని అధికారులు వివరించారు.

# ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**అర్హులైన 7,514 మందికి త్వరితగతిన పదోన్నతులు కల్పించాలన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**7,673 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశం**

**స్మార్ట్ కార్డుల టెండర్ నిబంధనలు త్వరగా ఖరారు చేయాలని మంత్రి ఆదేశాలు**



ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, అర్హులైన 7,514 మందికి త్వరితగతిన పదోన్నతులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సచివాలయంలో నిన్న రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో కలిసి ఆర్టీసీ, రవాణా శాఖలపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మంత్రికి వివరాలు వెల్లడించారు. 2025-26 డీపీసీ కింద అర్హులైన ఉద్యోగుల ఎంప్యానల్‌ను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీలో 44,131 మంది ఉద్యోగులే ఉన్నారని, వచ్చే మూడేళ్లలో 6,891 మంది పదవీ విరమణ చేయనున్నట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో 7,673 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే మెడికల్ అన్‌ఫిట్ అయిన 682 మంది ఉద్యోగుల్లో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, మరో 646 మందికి ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఏపీలో తిరిగే బస్సులకు సంబంధించిన అఖిలభారత టూరిస్ట్ పర్మిట్ పన్నులపై ట్రావెల్స్ బస్సుల సంఘాలతో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుందామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పన్ను తగ్గిస్తే ఆయా బస్సులు ఏపీలోనే రిజిస్ట్రేషన్ అవుతాయని రవాణా అధికారులు మంత్రికి వివరించారు. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల కోసం జారీ చేసే స్మార్ట్ కార్డుల టెండర్ నిబంధనలు త్వరగా ఖరారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ (వీఎల్‌టీ) ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నందున, అందుకు సంబంధించిన ఆర్ఎఫ్‌పీ (ఆర్ఎఫ్‌పీ)ను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రవాణా కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, ఆర్టీసీ ఈడీలు బ్రహ్మానందరెడ్డి, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పలువురు సీనియర్ ఐఏఎస్‌ల బదిలీలు

**సింగరేణి సీఎండీగా డా. జ్యోతి బుద్ధప్రకాశ్ నియామకం**

**ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా కాత్యాయనీ దేవి నియామకం**

**దివ్య దేవరాజన్‌కు పంచాయతీరాజ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు**




తెలంగాణ ప్రభుత్వం పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. తాజాగా విడుదలైన అధికారిక ఉత్తర్వుల ప్రకారం పలు ప్రధాన శాఖల్లో ఉన్నతాధికారుల మార్పులు చేపట్టింది. ఈ బదిలీలు రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. బదిలీ అయిన అధికారుల వివరాలు.. సింగరేణి సీఎండీగా డా. జ్యోతి బుద్ధప్రకాశ్, ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్‌ను నియమించారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ కొనసాగనున్నారు. టీజీఆర్ఏసీ డీజీగా సందీప్ కుమార్ సుల్తానియాను నియమించగా, పంచాయతీరాజ్ కమిషనర్‌గా దివ్య దేవరాజన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా కాత్యాయనీ దేవి నియమితులయ్యారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ జేఎండీగా కాత్యాయనీ దేవికి అదనపు బాధ్యతలు కేటాయించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జాయింట్ ఎండీగా మయాంక్ మిట్టల్‌ను నియమించారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ స్పెషల్ సీఎస్‌గా రఘురాం శర్మకు బాధ్యతలు అప్పగించారు. అలాగే, మంత్రి శ్రీధర్‌బాబు ఓఎస్డీగా అదనపు బాధ్యతల్లో రఘురాం శర్మ కొనసాగనున్నారు.

# ఏపీ జేఏసీ చైర్మన్‌గా విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా ప్రభుత్వం పీఆర్సీ చైర్మన్‌ను నియమించాలన్న విద్యాసాగర్**

**33 ఏళ్ల సర్వీస్ నిబంధనపై ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడి**

**ఈ అంశంపై అవగాహన లేని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్న విద్యాసాగర్**




ఏపీ జేఏసీ చైర్మన్‌గా ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని ఎన్జీవో హోంలో నిన్న నిర్వహించిన జేఏసీ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు విద్యాసాగర్‌ను దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా పీఆర్సీ చైర్మన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, 33 ఏళ్ల సర్వీస్ నిబంధనపై ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై అవగాహన లేని కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ డీవీ రమణతో పాటు నేతలు ఎం. రఘునాథరెడ్డి, జి. హృదయరాజు, బి. సాంబశివరావు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ఛాంబర్ కు వెళ్లి కలిసిన నారా లోకేశ్

**ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ సమావేశాలు**

**గవర్నర్ ప్రసంగం అనంతరం అసెంబ్లీ రేపటికి వాయిదా**

**తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన పవన్, లోకేశ్**



ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అనంతరం సభ రేపటికి వాయిదా పడింది. బీఏసీ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల అజెండాను ఖరారు చేయనున్నారు. దీని తర్వాత ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశం జరగనుంది.మరోవైపు, అసెంబ్లీలోని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఛాంబర్ కు మంత్రి నారా లోకేశ్ వెళ్లారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. బడ్జెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై వీరు చర్చించారు.

# ‘ఇదీ పుస్తకం ప్రస్తుత పరిస్థితి‘

**రాహుల్ గాంధీ పుస్తక ప్రదర్శనపై స్పందించిన నరవణె**

**‘ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ‘ పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని పెంగ్విన్ పోస్టు**

**దీనిని రీపోస్టు చేస్తూ ‘నా పుస్తకం ప్రస్తుత పరిస్థితి ఇదీ‘ అన్న నరవణె**

**రాహుల్ గాంధీ ట్వీట్‌పై స్పందించిన పెంగ్విన్ సంస్థ**




తన ‘ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ‘ పుస్తకం ప్రచురణపై భారత సైన్యం మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె మౌనం వీడారు. తన పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని ఆయన పరోక్షంగా స్పష్టం చేశారు. నా పుస్తక ప్రచురణ ప్రస్తుతం ఈ పరిస్థితిలో ఉందంటూ ఆయన ‘ఎక్స్‘ వేదికగా ‘పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా‘ చేసిన పోస్టును పేర్కొన్నారు.ఈ పుస్తకం కాపీలు ఇంకా ప్రింట్ కాలేదని, డిజిటల్ రూపంలో కూడా పూర్తిస్థాయిలో సిద్ధం కాలేదని, కాబట్టి ఈ కాపీలు ఎవరికీ ఇవ్వలేదని, విక్రయించలేదని ప్రముఖ పబ్లిషింగ్ సంస్థ పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా పోస్టు చేసింది. దీనిని ఆయన రీపోస్టు చేస్తూ పైవిధంగా స్పందించారు. ఈ పుస్తకం ఇంకా ప్రజలకు అందుబాటులోకి రాలేదని పెంగ్విన్ ప్రకటన చేసింది.నరవణే రాసిన పుస్తకంపై పార్లమెంటులో దుమారం చెలరేగిన విషయం తెలిసిందే. చైనా భారత భూభాగంలోకి వచ్చిందని ఈ పుస్తకం వెల్లడిస్తోందని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని అధికార బీజేపీ చెబుతోంది. ఇటీవల ఆయన ఈ పుస్తకంలోని కొన్ని పేజీలను కూడా సభలో ప్రదర్శించారు. ఈ క్రమంలో పెంగ్విన్ సంస్థ, నరవణే స్పందించారు. ఈ పుస్తకం ప్రచురణ కాలేదని స్పష్టం చేశారు.

# అదానీ పరువునష్టం కేసులో జర్నలిస్టుకు జైలు




అదానీ గ్రూప్ పై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు, ట్వీట్లు చేసినందుకు ఓ జర్నలిస్టును కోర్టు జైలుశిక్ష విధించింది. ప్రజలు, పెట్టుబడిదారుల్లో తమ విశ్వసనీయతను దెబ్బతీసేలా కథనాలు రాశారంటూ జర్నలిస్ట్ రవి నాయర్ పై అదానీ గ్రూప్ క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేసింది. ఈ కేసు విచారించిన మాన్సా మేజిస్ట్రేట్.. రవి నాయర్ చేసిన ట్వీట్లు కేవలం విమర్శలు కావని, అవి కంపెనీ విశ్వసనీయతను దెబ్బతీసేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ తన వాదనలను పక్కా ఆధారాలతో నిరూపించగలిగిందని కోర్టు స్పష్టం చేసింది. రవి నాయర్ ను దోషిగా తేలుస్తూ, ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

**కేసు ఏమిటంటే..**

అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్) పై రవి నాయర్ గతంలో పలు ట్వీట్లు చేశారు. ఓ కథనం కూడా రాశారు. రవి నాయర్ తమ సంస్థపై తప్పుడు ప్రచారం చేశారని ఏఈఎల్ ఆరోపించింది. ఆయన ఉద్దేశపూర్వకంగా ట్వీట్లు చేసి తమ కంపెనీ ప్రతిష్టకు భంగం కలిగించారని, పెట్టుబడిదారులలో అయోమయం సృష్టించారని అదానీ గ్రూప్ పరువు నష్టం కేసు దాఖలు చేసింది.

# జాయ సేనాపతి

## చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కనీసపు శారీరకతృష్ణ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్పంపై అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగినీ పండుగ జరిగినట్లు భావించి ఆ సంతోషంలో.. శారీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అది కూడా ఖర్మకొద్దీ ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదికెత్తుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు.కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంతో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక కాకతీయకోట, అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసులపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి విసురునాడులోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాలధర్మం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకిమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘొల్లుఘొల్లున నవ్వుతూ కేరింతలలో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరుడిలా తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంచుకంపై బంగారపు కవచం ధరించాడేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ సమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రారాజు, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాలలో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

**దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??**

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు.వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

**భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!**

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రిలు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను" అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ.అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.." అన్నాడు ఆవులిస్తూ. ఆయన ముక్తసరిగా సంభాషణ ముగించి.. 'వెళ్లిపో!' అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యపరచింది. మరునాడు రాజనగరిలో వివాహానికొచ్చిన అతిథులకు నాట్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రదర్శనే జాయచోడుని నృత్తం. తొలి ప్రదర్శన కావడం.. అదీ జాయచోడుడు నర్తించనుండటంతో రాజనగరి నాట్యమండపం కిక్కిరిసిపోయింది.అందరూ ఆయన నృత్త విన్యాసాన్ని శారీరక కదలికలను విభ్రాంతితో చూస్తున్నారు. సాక్షాత్తూ నటరాజు కైలాసం వీడి అనుమకొండ వచ్చినట్లు.. ఆడుతున్నాడు జాయచోడుడు. కానీ, అతనిలో ఏకాగ్రత లేదు. భావప్రకటన విరుద్ధంగా ఉంది. పాద ముద్రలు తడబడుతున్నాయి. హస్తముద్రలైతే ఘోరం. కానీ, ప్రేక్షకులు ఎప్పటిలాగే విస్మయంతో చప్పట్లు కొట్టి ఆయనను అభినందనలతో ముంచెత్తారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయాడు జాయచోడుడు. మొదటిసారి తను నృత్తంలో తప్పటడుగులు వేశాడు. నటుని తాదాత్మ్యత కోల్పోయాడు. విన్యాస విచిత్రాలకు మాత్రమే సాధారణ ప్రేక్షకులు మైమరుస్తారు. కానీ నాట్య ప్రవీణులు చూస్తే ముఖాన ఊస్తారు. పూర్తిగా ఘోరమైన మార్గినృత్తం. దీనికంటే ఓ మారుమూల పల్లెటూరిలో దేశీ ప్రదర్శన ఉత్తమం. తల వంచుకుని రంగమండపం దిగిపోతున్న జాయచోడుడు.. ప్రేక్షకుల్లో ఓ యువతి తనను పరికించి చూడటం గుర్తించాడు. ఎవరీమె? ఎక్కడో చూసినట్లు తెలుస్తోంది. ఎవరీమె.. ఎవరై ఉంటారు?.. ఆమె చేతులు జోడించి అభినందనగా చప్పట్లు చరచి తిరిగి చేతులు జోడించి నమస్కరించి అభినందనగా చూసి మాయమైంది.ఆ పిల్లను చూశాక అతని నృత్త విఫలత తాత్కాలికంగా పక్కకుపోయింది. ఎవరీ పిల్ల?! ఎక్కడ చూశాను అనే ఆలోచన పెరిగిపోయింది. వివాహం క్రతువు పదిరోజులు. ముందువెనకా సంబరాలు మొత్తంగా నెలరోజులు. ఇటు వియ్యాలవారి ఆచార వ్యవహారాలను సమాదరిస్తూ, అటు గణపతిదేవునికి, సోమలదేవికి సహకరిస్తూ శాస్త్రీయ వివాహతంతులలోనూ జాయచోడుడే. యువకులతో చెడుగుడు, యువతులతో పాత్ర గొండ్లి, గుర్రం భంజలి.. అందరినీ కలిపి బిళ్లంగోడు.. అలాగే యువతీ యువకులకు లాస్యనాట్యం, దండరాసకం నేర్పించి, ఆడించి, ఆడి, నాట్యం చేసి నవ్వించి కవ్వించి పెళ్లి వేడుకలను మరపురాని మధుర సంఘటనగా లిఖించాడు. అప్పగింతల వేళ రాజ ప్రాసాదమంతా ఉద్వేగపు కన్నీటిలో

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా.. ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు



మనిషి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**దాహం పెరుగుతుంది**

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

**నోటి దుర్వాసన దీని లక్షణమే..**

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

**మలబద్ధకం**

ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

**ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...**

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

**ఒంటి నొప్పులు..**

ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీస్కుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# తిరుమల, విశాఖ ఎర్రమట్టి దిబ్బలకు అంతర్జాతీయ ఖ్యాతి

**యునెస్కో తాత్కాలిక జాబితాలో తిరుమల, ఎర్రమట్టి దిబ్బలు**

**ప్రపంచ వారసత్వ గుర్తింపు దిశగా కీలక ముందడుగు**

**భారత్ నుంచి మొత్తం ఏడు ప్రదేశాలకు చోటు**

**జాబితాలో డెక్కన్ ట్రాప్స్, మేఘాలయ గుహలు కూడా**

**ఎక్స్ వేదికగా ప్రకటించిన భారత ప్రతినిధి బృందం**



ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రఖ్యాత సహజ సంపదలకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కే అవకాశం ఏర్పడింది. కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన తిరుమల కొండలు, విశాఖపట్నంలోని ఎర్రమట్టి దిబ్బలు యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద తాత్కాలిక జాబితాలో చోటు సంపాదించుకున్నాయి. ఇది ప్రపంచ వారసత్వ హోదాను సాధించే దిశగా ఒక కీలకమైన ముందడుగు.భారత్ నుంచి మొత్తం ఏడు సహజ వారసత్వ ప్రదేశాలను యునెస్కో తన తాత్కాలిక జాబితాలో చేర్చినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. యునెస్కోలో భారత శాశ్వత ప్రతినిధి బృందం ఈ విషయాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఈ రెండు ప్రదేశాలు ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందనున్నాయి.ఈ జాబితాలో ఏపీకి చెందిన ప్రదేశాలతో పాటు, మహారాష్ట్రలోని పాంచని-మహాబలేశ్వర్‌లోని డెక్కన్ ట్రాప్స్, కర్ణాటకలోని ఉడుపిలోని సెయింట్ మేరీస్ ఐలాండ్ క్లస్టర్, మేఘాలయలోని మేఘాలయన్ ఏజ్ గుహలు ఉన్నాయి. అలాగే, నాగాలాండ్‌లోని నాగా హిల్ ఓఫియోలైట్, కేరళలోని వర్కాల క్లిఫ్ కూడా ఈ జాబితాలో స్థానం దక్కించుకున్నాయని అధికారులు తెలిపారు. తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకోవడం ప్రపంచ వారసత్వ హోదా పొందడంలో మొదటి, కీలకమైన అడుగుగా భావిస్తారు.

రమాయణం

# అమ్మగార్లు.. అయ్యగార్లు

మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్భై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!"



అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీలైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టిన్రోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!

# వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో భారత్ పైపైకి!

**గత ఐదేళ్లలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 79 స్థానాలు మెరుగు**

**పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద**

**'డూయింగ్ బిజినెస్' బదులు వరల్డ్ బ్యాంక్ కొత్త 'బి-రెడీ' అసెస్మెంట్**

**2026 నివేదికలో భారత్‌కు చోటు కల్పించనున్నట్లు వెల్లడి**

**సంస్కరణల ద్వారా 47,000కు పైగా నిబంధనల భారం తగ్గింపు**



వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో గత ఐదేళ్లలో భారత్ ఏకంగా 79 ర్యాంకులు మెరుగుపరుచుకుంది. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ గతంలో ప్రచురించిన ర్యాంకింగ్స్‌లో ఈ పురోగతి నమోదైందని ఆయన తెలిపారు.వరల్డ్ బ్యాంక్ 2020లో 'డూయింగ్ బిజినెస్ రిపోర్ట్' ను నిలిపివేసిందని, దాని స్థానంలో 2024లో 'బీ-రెడీ' పేరుతో కొత్త అసెస్‌మెంట్‌ను ప్రారంభించిందని మంత్రి తెలిపారు. 180 దేశాల్లో వ్యాపార జీవితచక్రంలోని 10 అంశాల ప్రాతిపదికన ఈ అంచనా ఉంటుందని చెప్పారు. 2026లో విడుదల కానున్న మూడో బీ-రెడీ నివేదికలో భారత్‌ను కూడా చేర్చనున్నట్టు ఆయన వివరించారు.దేశంలో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించేందుకు పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం పలు చర్యలు చేపట్టిందని జితిన్ ప్రసాద అన్నారు. ఇందులో భాగంగా 2014లో 'వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక' ను ప్రారంభించినట్టు తెలిపారు. సింగిల్ విండో వ్యవస్థలు, భవన నిర్మాణ అనుమతుల సరళీకరణ, డిజిటల్ సేవలు వంటివి ఇందులో భాగమని పేర్కొన్నారు.ఈ ప్రణాళిక కింద ఇప్పటివరకు ఏడుసార్లు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేసినట్టు మంత్రి వివరించారు. దీని ద్వారా రాష్ట్రాల స్థాయిలో 9,700కు పైగా సంస్కరణలు అమలయ్యాయని తెలిపారు. అంతేకాకుండా, 2020లో ప్రారంభించిన 'నిబంధనల భారం తగ్గింపు' కార్యక్రమం కింద వ్యాపారాలు, పౌరులపై భారం మోపుతున్న 47,000కు పైగా నిబంధనలను గత ఐదేళ్లలో తగ్గించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

# 'ఏఐ' కంటెంట్ దుర్వినియోగంపై సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశాలు

**చట్టవిరుద్ధమైన అంశాలను నిరోధించడానికి**

**ఆటోమేటెడ్ సాధనాలు ఉండాలన్న కేంద్రం**

**ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు లేబుల్ వేయాలని ఆదేశం**

**దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి**

**అవగాహన కల్పించాలన్న కేంద్రం**




కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా రూపొందించే కంటెంట్‌ను గుర్తించడానికి, నియంత్రించడానికి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఆదేశాలు జారీ చేసింది. చట్టవిరుద్ధమైన, అసభ్యకరమైన, తప్పుదారి పట్టించే విషయాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలను అందుబాటులోకి తేవాలని సూచించింది.కృత్రిమ మేధస్సుతో రూపొందించిన కంటెంట్ కొత్త సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా లేబుల్ వేయాలని ఆదేశించింది. కంటెంట్‌ను అందరు సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి దీనిని అప్లై చేశాక లేబుల్‌ను గానీ మెటా డేటాను గానీ తొలగించడానికి లేదా కనబడకుండా చేయడానికి వీలులేకుండా ఉండాలని పేర్కొంది.ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి యూజర్‌కు సందేశాలు పంపించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఏఐ జనరేటెడ్ లేదా డీప్ ఫేక్ కంటెంటును తొలగించాలని ప్రభుత్వం లేదా కోర్టులు ఆదేశించినప్పుడు దానిని మూడు గంటల్లోనే తొలగించాలని స్పష్టం చేసింది.

# వాలెంటైన్స్ డే ఆఫర్.. ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై భారీ తగ్గింపు!

**వాలెంటైన్స్ డే సందర్భంగా ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై**

**అమెజాన్‌లో ఆఫర్లుఅమెజాన్ పే**

**ఐసీఐసీఐ క్రెడిట్ కార్డుపై సుమారు రూ. 7,495 వరకు క్యాష్‌బ్యాక్**

**పాత ఫోన్ ఎక్స్ఛేంజ్‌పై గరిష్ఠంగా రూ. 48,000 వరకు తగ్గింపు**

**బ్యాంక్, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కలిపితే రూ. 39,645 వరకు ప్రయోజనం**

**256+ మోడల్ ప్రస్తుత ధర రూ. 1,49,900**

ప్రేమికుల రోజు సమీపిస్తున్న వేళ, తమకు ఇష్టమైన వారికి ఎలాంటి బహుమతి ఇవ్వాలా అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఖరీదైన బహుమతులు ఇవ్వాలనే నియమమేమీ లేకపోయినా, కొత్త ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తున్న వారికి మాత్రం ఇది సరైన సమయం. ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్‌లో ఎంతో క్రేజ్ ఉన్న ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆఫర్లను సరిగ్గా వినియోగించుకుంటే వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు.అమెజాన్‌లో ఆఫర్ల వివరాలు ప్రస్తుతం అమెజాన్‌లో ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ 256+దీ మోడల్ ధర సుమారు రూ. 1,49,900గా ఉంది. ఇది ప్రీమియం ఫోన్‌కు ఉండే సాధారణ ధరే అయినప్పటికీ, కొన్ని ఆఫర్లతో దీనిని తక్కువ ధరకు సొంతం చేసుకోవచ్చు. ప్రైమ్ మెంబర్లు అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేస్తే, సుమారు రూ. 7,495 వరకు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. అయితే ఇది తక్షణ తగ్గింపు కాదు. ఈ మొత్తం అమెజాన్ పే బ్యాలెన్స్‌లో జమ అవుతుంది. ఈ ప్రయోజనం కార్డు వినియోగదారులను బట్టి మారుతుంది, చెక్‌అవుట్ సమయంలో తుది మొత్తం తెలుస్తుంది.దీంతో పాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ. 48,000 వరకు తగ్గింపు పొందవచ్చు. ఉదాహరణకు, మంచి కండిషన్‌లో ఉన్న ఐఫోన్ 15 మోడల్‌కు సుమారు రూ. 32,150 వరకు ఎక్స్ఛేంజ్ విలువ లభించే అవకాశం ఉంది.మొత్తం ఎంత ఆదా అవుతుంది.బ్యాంక్ క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ విలువ, ఇతర చిన్న బోనస్‌లు అన్నీ కలిపితే కొనుగోలుదారులు సుమారు రూ. 39,645 వరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, పాత ఫోన్ కండిషన్‌ను బట్టి ఎక్స్ఛేంజ్ విలువ మారుతుందని గమనించాలి. డెలివరీ సమయంలో పాత ఫోన్‌ను పరిశీలించిన తర్వాతే తుది ఎక్స్ఛేంజ్ విలువను నిర్ధారిస్తారు. మొత్తం మీద, వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రీమియం ఫోన్ కొనాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశమనే చెప్పా .



# వరుసగా మూడో రోజూ లాభాల్లో మార్కెట్లు



**వరుసగా మూడో రోజు లాభాల్లో ముగిసిన దేశీయ సూచీలు**

**208 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్,**

**67 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ**

**కొన్ని కంపెనీల మెరుగైన క్యూ3 ఫలితాలతో మార్కెట్లకు మద్దతు**

**ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ మినహా అన్ని రంగాల సూచీలు లాభం**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు కూడా లాభాలతో ముగిశాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో కొన్ని కంపెనీల మూడో త్రైమాసిక (క్యు3) ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో సూచీలు లాభపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 208 పాయింట్లు లాభపడి 84,065 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 67 పాయింట్లు పెరిగి 25,935 వద్ద ముగిసింది.ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మెరుగ్గా రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.49 శాతం, ఎన్ఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.38 శాతం చొప్పున లాభపడ్డాయి. ముఖ్యంగా, మైక్రోక్యాప్ కంపెనీల షేర్లకు మంచి డిమాండ్ కనిపించింది. డిసెంబర్ త్రైమాసికంలో బలమైన ఫలితాల నేపథ్యంలో నిఫ్టీ మైక్రోక్యాప్ 250 సూచీ ఏకంగా 1 శాతం పెరిగింది.విదేశీ సంస్థాగత మదుపర్లు కొనుగోళ్లు కొనసాగించడం, సానుకూల అంతర్జాతీయ సంకేతాలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న ఆశలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ మినహా అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి. నిఫ్టీ మీడియా 2.40 శాతంతో అత్యధికంగా లాభపడగా, నిఫ్టీ ఆటో 1.37 శాతం పెరిగింది.మంగళవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.23 శాతం బలపడి 90.52 వద్ద ముగిసింది. అయితే, నిఫ్టీ బ్యాంక్ సూచీ మాత్రం 42.95 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 60,626.40 వద్ద స్థిరపడింది. మార్కెట్ నిపుణుల ప్రకారం, నిఫ్టీకి తక్షణ మద్దతు 25,55025,600 స్థాయిల వద్ద ఉంది.

# తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు

**కేంద్రం నుంచి కీలక ప్రకటన**

**బీసీ రిజర్వేషన్ల బిల్లులపై ప్రశ్నించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్**

**శాసన సభ కార్యదర్శి నుంచి రెండు బిల్లులు వచ్చినట్లు కేంద్రం వెల్లడి**

**ప్రస్తుతం అవి పరిశీలనలో ఉన్నాయన్న కేంద్రమంత్రి**



తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు పరిశీలనలో ఉన్నాయని లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణలో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. దీనితో కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వివరణ ఇచ్చారు. రెండు బీసీ బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం వచ్చాయని, అవి పరిశీలనలో ఉన్నాయని స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్ పెంపునకు సంబంధించి తెలంగాణ శాసనసభ కార్యదర్శి నుంచి రెండు బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి వచ్చాయని తెలిపారు. ఈ బిల్లులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం తెలిసిందే.

# పెరిగిన బంగారం, వెండి ధరలు

**హైదరాబాద్‌లో తులం బంగారం రూ.1,60,000**

**హైదరాబాద్‌లో రూ.2,70,000 పలుకుతున్న కిలో వెండి**

**కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో బంగారం, వెండికి డిమాండ్**

**ఫ్యూచర్ మార్కెట్లోనూ పెరిగిన ధరలు**




బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,60,000, వెండి కిలో ధర రూ.2,70,000 వద్ద ఉన్నాయి. ఖరీదైన ఈ లోహాల ధరలు ఇటీవల భారీ దిద్దుబాటుకు గురయ్యాయి. బంగారం ధరలు రూ.1,80,000 నుంచి భారీగా పతనమై తర్వాత కాస్త కోలుకుంది. వెండి ధర అయితే దాదాపు సగం పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు.దీనికి ఇటీవల డాలర్ పతనం కావడం కూడా కారణమని చెబుతున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో డిమాండ్ బాగా పెరిగిందని అంటున్నారు. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు బంగారం, వెండి ధరలను ప్రభావితం చేస్తాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి దాదాపు 5 శాతం పెరిగింది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్ట్ రూ.11,000 పెరిగి రూ.2,61,745 పలికింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.2 వేలు పెరిగి రూ.1,57,540 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం రూ.5 వేల మార్కు దాటింది.

# మరో సంచలనానికి రెడీ అవుతున్న రిలయన్స్

**ఈసారి జియో స్మార్ట్ ఇన్వర్టర్లు**

**ఇప్పటికే టెలికాం రంగంలో దూసుకుపోతున్న జియో**

**ఇప్పుడు చవక ఇన్వర్టర్లతో వినియోగదారుల ముందుకు వస్తున్న జియో**

**విద్యుత్ కోతలున్న వినియోగదారులే టార్గెట్**







రిలయన్స్ సంస్థ ఏది చేసినా సెన్సేషనల్ గానే ఉంటుంది. ఇండియాలో సామాన్యుడి చెంతకు కూడా మొబైల్ ఫోన్లను తీసుకెళ్లిన ఘనత రిలయన్స్ ది. ఆ తర్వాత రిలయన్స్ జియో పేరుతో నెట్ వర్క్ సేవలను ప్రారంభించిన జియో... ముందుగా ఉచితం పేరుతో జనాల్లోకి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా ధరలను పెంచుకుంటూ వెళ్లింది. నాణ్యమైన సేవలను అందిస్తున్న నెట్వర్క్ గా రిలయన్స్ దూసుకుపోతోంది. తాజాగా గృహ విద్యుత్ అవసరాల కోసం కొత్త ప్రాడక్ట్ ను తీసుకొచ్చేందుకు రిలయన్స్ సిద్ధమవుతోంది. జియో స్మార్ట్ ఇన్వర్టర్ హోమ్ సిస్టం, సోలార్ ప్యానల్ సొల్యూషన్స్ పేరుతో కొత్తగా జియో ఇన్వర్టర్లు రాబోతున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఉంటున్న సంగతి తెలిసిందే. వేసవిలో కోతలు మరింత ఎక్కువవుతాయి. విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్న వినియోగదారులే టార్గెట్ గా జియో ఇన్వర్టర్లను రిలయన్స్ తీసుకురాబోతోంది.బయట లభిస్తున్న ఇన్వర్టర్ల ధర దాదాపు రూ. 20 వేల వరకు ఉంటే... జియో ఇన్వర్టర్లు రూ. 5 వేల నుంచి రూ. 9 వేల వరకు ఉండొచ్చని చెబుతున్నారు.

## విశ్వక్ సేన్ అనుదీప్ కేవీ అన్-లిమిటెడ్ కామెడీ.. సెన్సార్ పూర్తి చేసుకున్న 'ఫంకీ'



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ఎంటర్టైనర్ 'ఫంకీ' ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చిత్రబృందం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఖ/యూ సర్టిఫికేట్‌ను పొందింది, అలాగే దీని రన్ టైమ్ 128 నిమిషాలుగా ఖరారు కావడంతో మేకర్స్ దీనిని 'అన్ లిమిటెడ్ అబ్సర్డ్ ఫన్' ప్యాకేజీగా ప్రమోట్ చేస్తున్నారు. ఇండస్ట్రీ నేపథ్యంలో సాగే సెటైరికల్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమాలో విశ్వక్ సేన్ ఒక ఫిల్మ్ డైరెక్టర్‌గా కనిపిస్తుండగా, కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'యమ యమ్మ' సాంగ్ మరియు ఫన్నీ ట్రైలర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేశాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ 4 సినిమాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. వాలెంటైన్స్ వీకెండ్ కానుకగా వస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఫుల్ లెంగ్త్ కామెడీ రైడ్‌ను అందిస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.




## జన నాయగన్ 'విజయ్' ఫ్యాన్స్‌కు శుభవార్త

దళపతి విజయ్ అభిమానులకు శుభవార్త. జన నాయగన్ మూవీ నిర్మాతలు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. సెన్సార్ బోర్డుకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుంటున్నట్లు మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ మధ్య జరిగిన చట్టపరమైన వివాదం ముగిసింది. చిత్ర నిర్మాతలకు జదీఖీజపై వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి మద్రాస్ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ కేసులో ఖఎచీ ప్రొడక్షన్స్ తరపున వాదిస్తున్న న్యాయవాది విజయన్ సుబ్రమణ్యం చేసిన అభ్యర్థనను జస్టిస్‌ూ ఆశా అనుమతించారు. కేసును ఉపసంహరించుకోవాలని కోరుకుంటున్నట్లు నిర్మాణ సంస్థ హైకోర్టు రిజిస్ట్రీకి లేఖ ద్వారా తెలియజేసింది. సినిమాను మరోసారి రివైజింగ్ కమిటీకి పంపి సమీక్ష ప్రక్రియను కొనసాగించాలని నిర్మాతలు నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు. ఇకపై చట్టపరమైన చర్యలను కొనసాగించడం లేదని లేఖలో నిర్మాతలు పేర్కొన్నారు. జదీఖీజకి వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకోవడంతో సినిమా విడుదలకు లైన్ క్లియర్ అయిపోయింది. ఇప్పటికే జన నాయగన్ నిర్మాతలు ఈ చిత్రాన్ని జదీఖీజ రివైజింగ్ కమిటీకి పంపినట్లు సమాచారం. సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.



## కమిట్‌మెంట్ కోసం ఫోన్లు వస్తూనే ఉంటాయి నటి షాకింగ్ కామెంట్స్

క్యాస్టింగ్ కౌచ్‌పై నటి ఎస్తర్ నోరోన్హా కీలక వ్యాఖ్యలు చేసింది. టాలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ అనేది ఇప్పటికీ కొనసాగుతుందని, కమిట్‌మెంట్ ఇస్తేనే చాన్స్‌లు ఇస్తామని చెప్పే దర్శకనిర్మాతలు చాలా మంది ఉన్నారని ఆరోపించింది. ఆడియన్స్ మాత్రమే క్యాస్టింగ్ కౌచ్‌ని కంట్రోల్ చేయగలరని ఎస్తర్ చెబుతోంది. ఆమె కీలకపాత్ర పోషించిన చిత్రం అమరావతికి ఆహ్వానం చిత్రం ఈ నెల 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో క్యాస్టింగ్ కౌచ్‌పై మాట్లాడింది. క్యాస్టింగ్ కౌచ్ అనేది ఇప్పటికే టాలీవుడ్‌లో కొనసాగుతూనే ఉంది. రెండ్రోజుల క్రితమే నాకు ఓ కాల్ వచ్చింది. కమిట్‌మెంట్‌కి ఓకేనా అడిగారు. నో చెప్పడంతో వదిలేశారు. చాలామంది హీరోయిన్లు ఇంటర్వ్యూలలో నేను కష్టపడి వచ్చాను.. టాలెంట్‌తోనే పైకి వచ్చాను, ఒక్కరు కూడా నన్ను కమిట్‌మెంట్ అడగలేదని చెబుతారు. కానీ అదంతా అబద్ధం. చాలా మంది కాంప్రమైజ్ అయినవాళ్లే. నటన రానివాళ్లు కూడా పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో ఎలా ఉంటారు? వాళ్లకు ఉన్న లోపాన్ని కప్పిపుచ్చాలంటే కమిట్‌మెంట్ ఇవ్వాల్సిందే. అయితే ఎవరు అడిగారు అనేది ముందే చెప్పరు. ముందుగా మీడియేటర్ ద్వారా కమింట్‌మెంట్ గురించి అడిగిస్తారు. ఓకే అంటే రెమ్యునరేషన్ ఇలా, లేదంటే అలా చెబుతారు. మనసైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే.. అడిగింది ఎవరనే పేరుని చెబుతారు. అందుకే ముందుగానే కమిట్‌మెంట్ అడిగింది ఎవరు అని కనిపెట్టలేం. సినిమాలలో ఎప్పుడు చీరలో కనిపించి.. బయటికి దేవతలా కనిపించేవాళ్లు కూడా అలాంటి పనులు చేస్తారు. అయితే నేను ఏ కేటగిరీలో ఉన్నాను అనేది వారికి క్లారిటీ రావడం లేదు. కొంతమంది ఇంటర్వ్యూలో ఇలా మాట్లాడి.. తర్వాత అలాంటి పనులు చేస్తుంటారు. నేను కూడా అదే క్యాటగిరీ అనుకొని కాల్ చేస్తుంటారు. ఆడియన్స్ కూడా 'ఈవిడ బాగానే మాట్లాడుతుంది, కానీ ఏదో ఒకటి చేసే ఉంటుందని' అనుకుంటారు. అలాంటి వాళ్లు నా ఫిల్మోగ్రఫీ చూడాలి. ఒకవేళ నేను కూడా కమిట్‌మెంట్‌కి ఓకే చెబితే.. ఇన్నేళ్లలో ఒక్క పెద్ద ప్రాజెక్టు కూడా నా దగ్గరకు రాదా? నన్ను జనం ఇంతలా ప్రేమిస్తున్నారు.. నేను చేసిన ప్రతి ప్రాజెక్ట్‌ను ఆదరిస్తున్నారు. ఆడియన్స్, మీడియా సపోర్ట్ నాకుంది. అలాంటప్పుడు ఎందుకు నాకు అవకాశం రాలేదో ఆలోచించాలి.

**వాళ్లంతా అంకుల్స్ బ్యాచ్**

ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువతరం.. కమిట్‌మెంట్ గురించి అడగడం లేదు. వాళ్ల చాలా ఫ్యాషన్‌తో పని చేస్తున్నారు. అలాంటి పనులు చేసేవాళ్లంతా పాత బ్యాచ్. వారందరిని నేను అంకుల్స్ బ్యాచ్ అని పిలుచుకుంటాను. వాళ్ల ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి. మనలోని లోపాలను ఆసరాగా చేసుకొని కమిట్‌మెంట్ గురించి అడుగుతారు. ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అనేది కనిపించకుండే చేసే అవకాశం ఆడియన్స్‌కి మాత్రమే ఉంది. వాళ్లు ఫిక్స్ అయితే.. ఇక్కడ అలాంటి పనులు జరుగవు. హాలీవుడ్, బాలీవుడ్‌లో లాగా.. ఇక్కడ కూడా కాంప్రమైస్ అయి నటించే నటీనటులను బ్యాన్ చేయాలి. అలాంటి వాళ్లు ఎంత పెద్ద సినిమా చేసినా బాయికాట్ చేయాలి. అప్పుడే క్యాస్టింగ్ కౌచ్ ఆగిపోతుంది' అని ఎస్తర్ చెప్పుకొచ్చింది.




## 'టాక్సిక్'కు లీగల్ షాక్.. చెట్ల నరికివేత ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు

కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. బెంగళూరులోని పీణ్యజలహళ్లి సమీప అటవీ ప్రాంతంలో సినిమా షూటింగ్ సందర్భంగా అనుమతి లేకుండా వేలాది చెట్లను నరికివేశారనే ఆరోపణలు నిజమని కర్ణాటక అటవీ శాఖ తేల్చడంతో నిర్మాతలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. షూటింగ్ యూనిట్‌తో పాటు భూమిని లీజుకు ఇచ్చిన వ్యక్తులపైనా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ పరిణామం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'టాక్సిక్'పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో డార్క్, ఇంటెన్స్ టోన్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. విజువల్స్, కథన శైలిలో కొత్త అనుభూతి అందించేందుకు వరల్డ్ క్లాస్ టెక్నిషియన్లతో పని చేస్తున్నట్లు యూనిట్ ముందుగానే వెల్లడించింది. టీజర్ ద్వారా యష్ డిఫరెంట్ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించింది. ఈ సినిమాలో కియారా అద్వానీ, నయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. హుమా ఖురేషి, నటాలీ బర్న్ వంటి నటీమణులు కూడా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, క్యారెక్టర్ విజువల్స్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. యష్ స్టైలిష్ లుక్‌కు మాస్ ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. అయితే తాజాగా అటవీ భూమిలో అక్రమంగా చెట్లు నరికివేశారనే ఆరోపణలు తీవ్రంగా మారాయి. షూటింగ్‌కు అనుమతి ఉన్నప్పటికీ, అనుమతి పరిమితులను దాటి అడవిలో చెట్లు నరికివేయడం చట్టవిరుద్ధమని అటవీ శాఖ స్పష్టం చేసింది. అటవీ శాఖ మంత్రి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఫొటోలు సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. అనంతరం అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు కావడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. ఇది ఒక్కటే కాకుండా, టీజర్ విడుదల సమయంలోనూ 'టాక్సిక్'పై వివాదాలు చెలరేగాయి.

## యాక్టర్ కమ్ డైరెక్టర్ రవిబాబు సర్‌ప్రైజ్




నటుడిగా, నిర్మాతగా, డైరెక్టర్‌గా జర్నీ కొనసాగిస్తున్న రవిబాబు గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేదు. టాలీవుడ్‌లో ఉన్న మల్టీ టాలెంటెడ్ సీనియర్ యాక్టర్లలో ఒకరు రవి బాబు లాంగ్ గ్యాప్ తర్వాత రవిబాబు డైరెక్టర్ కమ్ యాక్టర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడు. రవిబాబు స్వీయ దర్శకత్వంలో నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఞఓశీ. మేకర్స్ ఈ మూవీ అనౌన్స్‌మెంట్ వీడియోను షేర్ చేశారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో రవి బాబు యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్న విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఫ్లైయింగ్ ఫ్రాగ్స్, సురేశ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ మొత్తం పూర్తయినట్టు ప్రకటించారు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2026 మేలో సినిమాను విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రంలో రవిబాబు లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో క్లారిటీ రానుంది. రవిబాబు చివరగా ఆర్‌పీ పట్నాయక్ డైరెక్షన్‌లో వచ్చిన కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమాలో వన్ ఆఫ్ ది కీ రోల్‌లో నటించాడు. డైరెక్టర్‌గా 2021లో క్రష్ సినిమా తెరకెక్కించాడు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.